## అంతిమ లక్ష్యమేమిటి?

**Key Term τέλος**

***telos* = ultimate goal, destination, last**

**లోకముపట్ల యేసు మనస్సు!** మనము ముగింపును (టెలోస్) మనస్సులో వుంచకోవాలి. యేసు ఈ భూమిమీద వున్నప్పుడు, తన శిష్యులు పరిశుద్ధాత్మతో నింపబడి వారికప్పగింపబడిన సమస్త జనులను శిష్యులను చేయుటను గూర్చిన పనిని గొప్ప కార్యముల ద్వారా సంపూర్ణము (టెలోస్) చేయునట్లు వారికి సాధికారము నిచ్చాడు (అ.పో. 1:8). దేవుడు ఈ వాస్తవికతను గూర్చి (యోవేలు 2:28-29)లో వాగ్ధానము చేసాడు.

"తరువాత నేను సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును. మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు .... ఆ దినములలో నేను పనివారిమీదను పనికత్తెలమీదను నా ఆత్మను కుమ్మరింతును" (యోవేలు 2:28-29)

### "నీవు మోటరు వాహనాన్ని ఒక పెడల్‌పై కాక రెండుపెడల్స్‌పై తోలితే అది నీకెంతో సులువుగా వుంటుంది"

### స్త్రీ పురుషుల మధ్య వున్న సంబంధాన్ని అర్ధము చేసకొనుటకైన ఈ "ఐదు కుటుంబాల" నమూనాను పరిశీలించండి!

1) **ఆదర్శ కుటుంబము** - ఆదియందు దేవుడు తన పరిపూర్ణ ప్రణాళికను బయలుపరిచాడు. ప్రక్క ప్రక్కనే, భుజం నుండి భుజం వలె ఒక స్త్రీ ఒక పురుషుడు నిర్మించబడ్డారు. ఇద్దరూ పరిశుద్ధులుగాను పాపరహితులుగాను గౌరవనీయులుగాను వుండి సమస్త సృష్టిని పరిపాలించుటకును ఫలించి దానిని నిండించుటకును ఆదేశించబడినారు.

2) **పడిపోయిన కుటుంబము** - దేవుని శత్రువైన సాతాను మోసపూరితమైన కుయిక్తితో మొదటి స్త్రీ పురుషులను పడగొట్టాడు. పాపము లోకములోనికి ప్రవేశించి వ్యాధిని బాధను అవమానమును భయమును మరణమును తీసుకొచ్చింది. పతనమైన ఆనాటి లోక ప్రభావమును నేటికిని ప్రతిజాతి మనుస్యులు అనుభవించుచున్నారు. దేవుడు స్త్రీ పురుషుల మధ్య ఏర్పరచిన శ్రేష్టమైన అవినాభావ సహవాసం విచ్ఛిన్నమై పోయింది.

3) **విమోచింపబడిన కుటుంబము** - యేసుక్రీస్తు మరణ పునరుత్థానములు సమస్త స్త్రీ పురుషులలో ఒక నూతన జీవాన్ని తీసుకొచ్చింది. క్షమాపణ నొందిన ప్రజలు తారతమ్యములతో

కూడిన సాంప్రదాయాలకు అతీతముగా జీవిస్తారు. క్రీస్తునందు స్త్రీ పురుషులిద్దరు ప్రేమాధిక్యత లలో మరలా సమాంతరస్తితికి తేబడి దేవుని రాజ్యవారసులుగాను పరిశుద్ధాతచేత కృపనొందిన వారుగాను బ్రతుకుతారు.

4) **విస్తరించిన కుటుంబము** - కేవలం మనం ఆశీర్వదించబడితే చాలు అని మనము అనుకోనము. క్రీస్తును వెంబడించేవారు లోకానికి ఆశీర్వాదకరముగా వుంటారు. భూదిగంత ముల వరకు సాక్ష్యులుగా వుంటూ సమస్త జనులను శిష్యులనుగా చేయమని, క్రీస్తు తనను వెంబడించువారికి ఆదేశాలిచ్చాడు.

5) **నిత్య కుటుంబము** - కుటుంబ విషయమైన దేవుని ప్రారంభ సంకల్పం గుర్తింపులోనికి తేబడి నిత్యత్వంలో వేడుక జరుపుకుంటుంది. అది గౌరవప్రదమైన పరిశుద్ధ బాంధవ్యాలతో నిండి వుంటుంది.

## దైవ స్వభావమే అంతిమ లక్ష్యం

**దైవభక్తి మరియు వర్గాలను గూర్చిన అద్యయనం:**

- **దేవుని స్వభావము** - ప్రతిది కూడా చివరికి (టెలాస్) దేవుని స్వాభావిక లక్షణములలోనికి తీసుకురాబడుతుంది. ఇదిగాక మరో పునాది ఏదిలేదు. సమస్త విశ్వాస ప్రవర్తనలు దేవుని పరిశుద్ధ ప్రమాణిక లోనికి చేర్చబడుతాయి. మిగిలినవన్నియు గతించిపోతాయి.
- **దేవుని రాజ్యము** - దేవుని రాజ్యమే యేసుక్రీస్తు యొక్క ముఖ్య సందేశము. ప్రతి జీవరాశిలో కనిపించే దేవుని గుణలక్షణాలు ఆయన రాజ్యాధిపత్యాన్ని సూచిస్తుంది. ఒకరోజు లోక రాజ్యా లన్నియు గతించిపోతాయి. చివరికి దేవుని రాజ్యము మాత్రమే నిరంతరము నిలిచివుంటుంది.
- **దేవుని పరచర్య** - సమస్తజనులు ఆయనయందు విశ్వాసముంచి, మహిమలో ఆయనను ఆరాధించేవారుగా వుండాలని దేవుడు కోరుచున్నాడు. యేసు నామమెరుగని వివిధ వర్గాల ప్రజలు కోట్ల సంఖ్యలో వున్నారు. సమస్త ప్రజలకు యేసును గూర్చిన సువార్త అందించ వలసిన అవసరమున్నది.

- **దేవుని పరిచారకులు** - దేవుని రాజ్యవ్యాప్తికైన పరిచర్యను సంపూర్తిగా జరిగించుటకు అసంఖ్యాకులైన సేవకులు అవసరమైయున్నారు. సమస్త జనులకు మరి ముఖ్యముగా సువార్త బొత్తిగా అందని ప్రజలయొద్దకు, దేవుని సేవకులను సిద్ధపరిచి వారిని విస్తరింపచేసి సాగనంపు నిమిత్తమై ఈ కార్యక్రమము ఏర్పాటుచేయబడింది.

**బలమైన పునాదులు**

బైబిలులోని ప్రతి లేఖనము అధికారపూర్వకమైనదై బోధించుటకను తప్పుదిద్దుటకును ప్రయోజన కరముగా వున్నది. దేవుని వాక్యములో చెప్పబడిన ఆయనస్వభావము మరియు ఆయన రాజ్యమందు స్త్రీ పురుషులకున్న సంబంధ బాంధవ్యాలు ఎంత గొప్పవో మనము తప్పక గుర్తించాలి. స్త్రీలలో హక్కుల కొరకైన ఆలోచనలు, పురుషులలో స్థాయిల కొరకైన తలంపులు పరిష్కారమార్గాలు కావు. విశ్వవ్యాప్తమైన దేవుని పరిచర్యను సంపూర్తి (టెలొస్) చేయుటకు, దేవుని గుణలక్షణాలను ఆయన రాజ్యమును పరిచర్యను ప్రతిఫలింపచేసే పనివారిని కనుగొని వారిని వ్యాపింపచేసేవారముగా వుండాలి.

**ముగింపు**

ముగింపులో (టెలొస్), మీ మనో నేత్రాలు వెలిగించబడాలని దేవుని పరిచర్య సంపూర్ణముగా (టెలొస్) జరిగించబడాలని ప్రార్థించుచున్నాము.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?